



# దేశానికి యువత... రెవెన్యూకు జీపీఓలు కీలకం

**డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ**





దేశానికి యువత ఎంత కీలకమో... రెవెన్యూ వ్యవస్థ గ్రామ స్థాయిలో బలోపేతానికి జీపీఓలు అంతే కీలకమనీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను సాధించేందుకుగాను తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి నాయకత్వంలో మనందరం శక్తివంచన లేకుండా సమిష్టిగా పనిచేసి రెవెన్యూ వ్యవస్థను కాపాడుకుందామని డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. గ్రామ పాలన అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు ఆధ్వర్యంలో బుధవారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సమావేశానికి డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కె.రామకృష్ణ మాట్లాడుతూ.. గ్రామ పాలన అధికారులు ప్రజా ప్రభుత్వం ఆశయాన్ని నెరవేర్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి నాయకత్వంలో మనందరం రెవెన్యూ వ్యవస్థ బలోపేతం కావడంతో ప్రభుత్వానికి మద్దతుగా భాగస్వాములం అవుదామని కోరారు. ముఖ్యంగా గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తేనే క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రభుత్వం భావిస్తుందన్నారు. గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ తెలంగాణ (జీపీవోఓఏటీజీ) ఆవిర్భావ సభను ఇటీవల ఘనంగా నిర్వహించు కున్నామనీ, ఉన్నతమైన ఆశయంతో ప్రభుత్వంతో కలిసి గ్రామీణ రెవెన్యూ వ్యసవ్థ బలోపేతానికి మనందరం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. జీపీవోల సమస్యలను పరిష్కరించే బాధ్యత గ్రామపాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ తీసుకుం టుందన్నారు. రెవెన్యూ వ్యవస్థ నిర్వీర్యం అవుతున్న పరిస్థితి నుంచి ప్రభుత్వ సహకారంతో రెవెన్యూ వ్యవస్థను గ్రామగ్రామాన పునర్నిర్మాణం చేయడం జరిగిందన్నారు.ఐక్యంగా ఉంటేనే సమస్యల పరిష్కారం సాధ్యం అవుతుందన్నారు. మనందరం ఏకమై మన సమస్యలు పరిష్కరించు కుంటూనే ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. రెవెన్యూ శాఖలో నియమకమైన జీపీవోలు అంకిత భావంతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన సూచించారు. జీపీవోలపై ప్రభుత్వం పెట్టిన గురుతర బాధ్యతను అనునిత్యం గుర్తించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర గ్రామీణ రైతాంగానికి, ప్రజలకు మెరుగైన సేవలను క్షేత్రస్థాయిలోనే అందించాలనే సంకల్పంతో పాటు గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ బలోపేతం, పునర్ని ర్మాణంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంపూర్ణ సహకారం, భూ భారతి చట్టం అమలుతో జీపీవో వ్యవస్థ ఏర్పాటు సాధ్యమైందన్నారు. జీపీవోల సమస్యలను టీజీఈజేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డిగారితో పాటు తాను కలిసి పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం బాధ్యతను జీపీవోలు స్వీకరించాలన్నారు. తెలంగాణలోని ప్రతి గ్రామాన్ని రెవెన్యూ, భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. జీపీవోలలో ఏ ఒక్కరు తప్పు చేసినా మొత్తం వ్యవస్థకు చెడ్డపేరు వస్తుందన్నారు. కారుణ్య నియామకాలకు సంబంధించి, 61 సంవత్సరాల బాధిత వీఆర్వోల సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేయాలన్నారు. ప్రజలకు మంచి సేవ చేస్తారని నేను భావిస్తున్నానని, కింది స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు పదోన్నతులు వచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కే.రామకృష్ణ అన్నారు. నాడు రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన వ్యక్తులే నేడు మళ్ళీ మన మధ్య తిరుగుతున్నారన్నారు. పదోన్నతుల విషయంలో కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జీపీవో లు ఎలాంటి ప్రలోభాలకు లోను కావద్దని సూచించారు. దేశ భవిష్యత్తుకు యువత ఎంత కీలకమో, రెవెన్యూ వ్యవస్థకు జీపీవోలు అంతే కీలకమన్నారు. పోరాడి సాధించుకున్న ఉద్యోగంను ఉన్నతంగా భావించి ప్రజలకు నాణ్యమైన సేవలను సత్వరం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం తరపున శ్రావణకుమార్, చంద్రయ్య, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, టీజీటీఏ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ప్రేమకుమార్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా జిపిఓల సంఘం సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.